జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..


జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 14-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 163 పేజీలు: 8 వెల : రూ.7

## అవినీతి ఖాకీలపై..
# కొరడా!



* ఇప్పటికే ఇద్దరు సస్పెన్షన్
* మున్ముందు మరికొందరిపై..
* కొందరి కనుసన్నల్లోనే పేకాట డెన్‌లు, భూ దందాలు
* జిల్లా పోలీస్‌బాస్ ముందు జాబితా
* బెంబేలెత్తిపోతున్న పలువురు సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు

**శ్రీకాకుళం క్రైం, నవంబరు 13 (వార్త):** జిల్లాలో అవినీతి ఖాకీలపై జిల్లా పోలీస్ బాస్ కొరడా విదిలిస్తున్నారు. రెండు రోజుల్లో ఇద్దరు సస్పెండయ్యారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంగళవారం టెక్కలి ఏఎస్ఐ నర్సింగరావుపై వేటు పడగా, బుధవారం మందస పోలీసు స్టేషన్ ఎస్ఐ ఖాదర్‌భాషాను సస్పెండ్ అయ్యారు. అవినీతి ఆరోపణలతో పాటు, పోక్సో కేసును సరిగ్గా విచారణ చేపట్టకపోవడంతో మందస ఎస్ఐపై వేటుపడింది. జిల్లా పోలీసు శాఖలో వరుస రెండు రోజుల్లో ఇద్దరు సస్పెండ్ కావడంతో పోలీసులు బెంబేలెత్తుతున్నారు. కొందరు పోలీసు అధికారుల కనుసన్నల్లోనే పేకాట డెన్‌లు జరుగుతున్నాయి. వారికి ప్రతినెలా మామూళ్లు అందుతున్నాయి. అలాగే ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో అవినీతి, అక్రమాలు, దందాలకు పాల్పడుతున్న పోలీసుల జాబితా ఎస్పీ ముందు ఉందని, త్వరలో వారిపై చర్యలు తీసుకుంటారని జిల్లా పోలీసు కార్యాలయంలో టాక్ నడుస్తోంది. దీనికితోడు పలువురు ఎప్పటి నుంచి పోలీస్‌స్టేషన్లలో పాతుకుపోయి కలెక్షన్ల కింగ్‌లు మారారు. సివిల్ డ్రెస్‌లో ఉంటూ గత ఎస్పీ ఉన్నప్పుడు చక్రం తిప్పిన వారంతా నేడు నేడు హడలిపోతున్నారు. నెక్ట్ ఎవరు.. అనే దానిపై చర్చ సాగుతోంది.

## మాదక ద్రవ్య రహిత జిల్లాగా..
# సిక్కోలును తీర్చిదిద్దుతాం





* దీనిలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి * మహిళలపై వేధింపులను అరికడదాం * సైబర్ మోసాలను పూర్తి స్థాయిలో నిర్మూలిద్దాం * ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, నవంబర్ 13 (వార్త):** శ్రీకాకుళం జిల్లాను పూర్తి స్థాయిలో మాదక ద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని, దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సేవ సంస్థలు, కళాశాలలు విశ్వవిద్యాలయాల నిర్వాహకులు, ప్రతినిధులను ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పెను సవాల్‌గా ఉన్న మత్తు పదార్థాలు వినియోగం, సైబర్ మోసాలను పూర్తి స్థాయిలో నిర్మూలిద్దామన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే వేధింపులను అరికడదామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నియంత్రణకు అన్ని విభాగాలు, స్వచ్ఛంధ సంస్థలు, కళాశాల అధ్యాపకులు జిల్లా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో గంజాయి, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే వేధింపులు, సైబర్ మోసాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని తెలిపారు. గత మూడు నెలలుగా జిల్లాలో ఎక్కువ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేసి సంబంధిత నిందితులను అరెస్టు చేసినట్లు వివరించారు. చిన్న పిల్లలు, మహిళలపై ఈ మధ్యకాలంలో శారీరక, లైంగిక వేదింపులు ఎక్కువగా జరుగుతున్నాయని, మైనర్ బాలికలను కొంత మంది వ్యక్తులు ప్రేమ పేరిట ప్రలోభాలు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు ఫేస్ మార్ఫింగ్, ఓటీపీల పేరుతో, ఓఎల్ఎక్స్, మొబైల్ ఫోన్లకు మేసేజ్ లు పంపి క్లిక్ చేయడం, క్యూ ఆర్ కోడ్ స్కానింగ్, సైబర్ మోసాలు ద్వారా నగదును పోగోట్టుకుంటున్నారని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నివారణకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంకల్పం పేరిట ప్రత్యేక కార్యాచరణతో కళాశాలలు, పాఠశాలలు, గ్రామీణ పట్టణ, ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యం కలిగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. గంజాయి తదితర సంబధిత అంశాలకు సంబంధించి సమాచారాన్ని అందించాలని, సమచారాన్ని అందించిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ వివేకానంద, మహిళ పోలీసు స్టేషన్ డీఎస్పీ రాజశేఖర్, సిఐలు ఇమాన్యువల్ రాజు, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, అంబేద్కర్ యూనివర్సిటీ నోడల్ అధికారి డా. సంధ్య, జిల్లా ఒకేషనల్ కోర్సు అధికారి బి.తవిటి నాయుడు, వెంకటేశ్వర విద్యా సంస్థ ప్రిన్సిపాల్ పి.చిట్టి బాబు, ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటి డీన్ రవి, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఎన్విరాన్మెంట్ డైరక్టర్ రమణమూర్తి, ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్స్పెక్షన్ అధికారి టి దుర్గారావుతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నలుగురు పేకాటరాయుళ్లపై కేసు

**వజ్రపుకొత్తూరు, నవంబర్ 13 (వార్త):** మండలంలోని పొల్లాడ జీడి తోటల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు వజ్రపుకొత్తూరు ఎస్ఐ నిహార్ తెలిపారు. వారి నుంచి ఒక ద్విచక్రవాహనం, మూడు సెల్‌ఫోన్లతోపాటు రూ.7 వేలను స్వాధీనం చేసుకున్నారు.

## ఏఎస్పీగా రమణ

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 13 (వార్త):** జిల్లా పోలీసుశాఖలో పాలన విభాగం అదనపు ఎస్పీగా కె.వి.రమణను నియమిస్తూ డీజీపీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు ఎస్పీగా టి.టి. ప్రభాకర బాబును నియమించినప్పటికీ ఆయన బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేశారు.

# కమనీయం.. ఆదిత్యుని తెప్పోత్సవం



* హంసవాహనంపై సూర్యనారాయణుడు
* ఇంద్రపుష్కరిణిలో 12 సార్లు ఉత్సవమూర్తుల ప్రదక్షిణలు
* భాస్కరాయ నమోనమ: అంటూ మార్మోగిన అరసవల్లి
* తిలకించి పులకించిన భక్తజనం
* ఇంద్రపుష్కరిణి వద్ద తోపులాట
* వీఐపీల సేవలోనే అధికారులు, అర్చకులు
* సామాన్యులను విస్మరించారని విమర్శలు
* ఏర్పాట్లలోనూ ఆలయాధికారులు విఫలం

**అరసవల్లి, నవంబర్13 (వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామి తెప్పోత్సవాన్ని క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు, అధికారులు వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి వేకువజాము నుంచి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ పల్లకిపై ఆలయం నుంచి ఇంద్రపుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన హంసవాహనంపై ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి ఇంద్రపుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. హంసనావపై 12 ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామివారికి పుర మాడవీధుల్లో తిరువీధి మహోత్సవం, ఆలయ అనివెట్టి మండపంలో క్షీరాబ్ధి వ్రతం చేశారు. భక్తులు పుష్కరిణిలో స్వామికి మొక్కులు చెల్లించి, కార్తీక దీపాలను విడిచిపెట్టారు. సూర్యనారాయణ నమో నమ: నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కుటుంబీకులతో పాటు ఆర్డీవో ప్రత్యూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసిరావు, పాలకమండలి సభ్యులు తెప్పోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, అర్చకులు ఇప్పిలి షణ్ముఖశర్మ, సాందీపశర్మ, రంజిత్‌శర్మ, శ్రీనివాసశర్మ, నేతింటి హరిబాబుతో పాటు ఆలయ ఈవో వై.భద్రాజీ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, బీఎస్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.





### వీఐపీ సేవలో అర్చకులు, అధికారులు

ఆదిత్యుని తెప్పోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సామాన్యులతో పాటు వీఐపీలు కూడా వచ్చారు. సూర్యనారాయణస్వామి ఆలయ అధికారులు, అర్చకులు మాత్రం వీఐపీల సేవలో తరించి.. సామాన్యులను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. భక్తులు ఇంద్రపుష్కరిణిలో దీపాలు వెలిగించేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా తోపులాట చోటుచేసుకుంది. పుష్కరిణికి ఒక వైపు మాత్రమే భక్తులు ఉండేలా చూసుకున్నారు. మరో వైపు వీఐపీల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేశారు. హంస వాహనంపై ఎక్కేందుకు కొందరు పోటీపడ్డారు. కొందరు ఆలయాధికారులు, పాలకమండలి సభ్యులు మాత్రం తమ వారినే నావపై ఎక్కించేందుకు తహతహలాడారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన



**జలుమూరు, నవంబర్ 13(వార్త):** నరసన్నపేట ఐసీడీఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు తాగు నీటితో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పిఓ నాగమణి తెలిపారు. బుధవారం నరసన్నపేట స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ.. నరసన్నపేటలో 46, పోలాకిలో 35 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఒక్కొక్క దానికి రూ.46 వేలు నిధులు కేటాయించారన్నారు. తాగునీటికి సంబంధించి ఒక్కొక్క దానికి రూ.17 వేలు మంజూరయ్యాయని అన్నారు.



## డాక్టర్ లిఖితకు ఎకువూరు సంఘం సన్మానం

**సోంపేట, నవంబర్ 13(వార్త) :** సోంపేట మండలం ఎకువూరు మత్స్యకార గ్రామానికి చెందిన వడ్డి లావయ్య కుమార్తె డాక్టర్ లిఖితకు అండమాన్‌లో ఆత్మీయ సన్మానం జరిగింది. మత్స్యకార గ్రామాల నుంచి అండమాన్ నికోబార్ దీవులకు వలస వెళ్లి మత్స్యకార సామాజిక(వాడబలిజ) వర్గానికి చెందిన లిఖిత తొలి వైద్యురాలిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అండమాన్ నికోబార్ ఉన్న తెలుగు సమాజం ఆనందం వ్యక్తం చేసింది. ఎకువూరు గ్రామ సంఘం 50వ వార్షికోత్సవ సందర్భంగా లిఖితను అండ మాన్ నికోబార్‌లో ఎకువూరు గ్రామ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామం నుంచి వైద్య వృత్తికి వెల్లిన లిఖితకు ఎకువూరు గ్రామ సంఘం ప్రతినిధులు బడె తమ్మారావు, బడె సూరి, వాసుపల్లి కృష్ణారావు, కొండ శేఖర్, పురుషోత్తమ్, వడ్డీ శ్రీను అభినందించారు

## 'టీచ్ టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలి'



**జలుమూరు, నవంబర్ 13(వార్త):** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు టీచ్ టూల్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సాల్ట్ కోఆర్డినేటర్ సూర్యనారాయణ రిసోర్స్ పర్సన్ నాగరాజు తెలిపారు. బుధవారం నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠ్యాంశాలపై పట్టు సాధించే దిశగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క



**జలుమూరు, నవంబర్ 13(వార్త):** నరసన్నపేట మండలంలోని 2 వేల ఎకరాలకు సాగు నీరందించే (వంశధార) కిల్లాం చానల్లో గుర్రపు డెక్క పేరుకు పోయింది. దీంతో చివరి తడికి నీరురాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇలాగే ఉంటే రబీ సీజన్కు అరకొరగానే నీరు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొరిగివలస, రావులవలస, మాకివలస, కిల్లాం గ్రామాల రైతులకు ఈ కాలువే ఆధారం. అందువలన వంశధార ఇంజినీర్లు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

## వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** వీరబ్రంహేందర స్వామి 416వ జయంతిని పురస్కరించుకుని జలుమూరు మండలం లింగాలవలస గ్రామంలో వున్న స్వామి దేవాలయంలో బుధవారం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపురజనులు పాల్గొని స్వామి కుల,మతాలకు అతీతం అని ఆయన జగత్గురువు సర్వమానవాళి శ్రేయస్సుకు అయన కృపాకటాక్షాలు వుంటాయని పేర్కొన్నారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



## ప్రజా హక్కుల ర్యాలీని జయప్రదం చేయండి




**కాశీబుగ్గ, నవంబర్ 13(వార్త):** విజయవాడలో డిసెంబర్ 4న జరిగే ప్రజాహక్కుల ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ శ్రీకాకుళం కమిటీ పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు ఆరు నెలల కావస్తున్న నేటికి సంపూర్ణంగా యిచ్చిన హామీలను చేయలేదని, అవి వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్ చేసింది. వీటితో పాటు శ్రీకాకుళం జిల్లా రైతులు, ప్రజలకు అవసరమైన జీడి పరిశోదన కేంద్రం ఏర్పాటు చేయాలి.జీడికి గిట్టుబాటు ధర ప్రకటించాలి. ఆఫ్ షోర్ కి నిధులు కేటాయించి ఇచ్ఛాపురం వరకు నీరు అందించాలి. అర్హులైన పేదలకు అందరికి ఇళ్ళస్తలాలు ఇవ్వాలి. విశాఖ స్టీల్ ప్లాంటను పునరుద్ధరించి, ఆంధ్రులకు అంకితం చేయాలి.నూతన విద్యావిధానాన్ని రద్దుచేసి, నాన్యమైన విద్యని ప్రభుత్వం ఉచితంగా అందజేయాలి. విద్యారంగాన్ని ప్రైవేటీకరణను నిలిపి వేయాలి. ఏటా 15 లక్షలు ఉద్యోగాలు కల్పించి, ఉద్యోగం వచ్చినంతవరకు నిరుద్యోగ భృతి రూ.5000 అందివ్వాలి. పరిశ్రమలు, పబ్లిక్ రంగ సంస్థలు (ప్రైవేట్ కరణను నిలిపి వేయాలి. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేసి, వైద్యరంగాన్ని ప్రైవేటీ కరణను నిలిపి వేయాలి. ఉపాదీ గ్రామీణ పథకాన్ని రోజువారి 600 రూఎలు వేతనం అందించి, 200 రోజుల పనిదినాలు కల్పించాలి. పారిశుధ్యంతో పాటు, ఇతర రంగాలలో కాంట్రాక్టు విధానం రద్దుచేసి ప్రభుత్వ నిమమాల ప్రకారం 35000 కనీసం వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొడ్డపాడు సచివాలయంలో మెమోరాండం వీఆర్వో సంతోష్ అందజేశారు. జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రైతు సంఘం ప్రతిని ధులు మద్దిల రామారావు, వంకల అప్పయ్య, పిన్నింటి నాగేశ్వరరావు, రాపాక మునలయ్య, పొతనపల్లి కామేశ్వరరావు, పోతనపల్లి అప్పారావు, కుత్తుం దుష్యంత్, జగదీష్, రామకృష్ణ, దేవరాజు,హేమారావు పాల్గొన్నారు.

## శిథిలస్థితిలో కూరగాయల మార్కెట్

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** నరసన్నపేటలో బజారు వద్ద ప్రభుత్వ కూరగాయల మార్కెట్ శిథిల స్థితికి చేరుకుందని ప్రజలు చెబుతున్నారు. ఎప్పుడు పడిపోతుందో.. ఎవరు ప్రమాదానికి గురవుతారో అని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే సమస్య పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




## కూటమి పాలనలో కాళింగులకు సముచిత స్థానం

**కాశీబుగ్గ, నవంబర్ 13(వార్త):** కళింగులకు కూటమి ప్రభుత్వ పాలనలో సమూసుత స్థానం కల్పించి అత్యున్నత గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్ బెందలం అశోక్ వరించడం పలాస నియోజకవర్గం జనసేన నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కోత. పూర్ణచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ సౌమ్యుడు,మృదు స్వభావి, మూడు పర్యాయాలు ఎమ్మెలే గా గెలిపోంది ఇచ్ఛాపురం నియోజకవర్గానికి కీర్తిని రాష్ట్రమంత తెలిసోచ్చేలా తన బ్రాండ్ ని నిలిపరని అన్నారు. పుట్టుకతోనే ందార్ కుటుంబంలో పుట్టిన తన తండ్రి రాజకీయ సేవా కీర్తిని పుచ్చుకుని అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా నిలబడే గొప్ప మనసున్న వ్యక్తి బెందలం అశోక్ అని కొనియాడారు.విప్ పదవి పార్టీ గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియపారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే బెందళం అశోక్ ప్రత్యేక అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



## లాభాలు బాగు.. కూరగాయల సాగు

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** కిన్నెరవాడ, తొగిరి, కిడిమి, జలుమూరు మండలం నగరికటకం, టి.లింగాలపాడు, రాణా, జలుమూరు మండల సరిహద్దు సవడం, రేగులపాడు వరిసర గ్రామాల్లో అధిక శాతం కూరగాయల సాగు చేస్తున్నారు. ప్రస్తుత తరుణంలో కష్టపడి రైతు సాగు చేస్తే మంచి దిగుబడితో పాటు అనుకూల ధరలు ఉన్నందున రైతుకు లాభాలు వస్తాయని రైతులు అభిప్రాయపడ్డారు. క్యాబేజీబుట్ట, పువ్వు, ఆనప, ఆకుకూరలు వంటి పంటలు సాగు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో రైతులు నిరంతరం ఈ పంటలపై శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ పంటలతో తమ కుటుంబాలు బాగుపడుతున్నట్లు పలువురు తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో కృష్ణ జయకేతనం



**వంగర, నవంబర్ 13(వార్త):** వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బొడ్రోతు కృష్ణ అండర్-14) రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమస్థానం కైవసం చేసుకు న్నాడు. ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఆ విద్యార్థిని పాఠ శాల హెచ్‌ఎం ఎం.రమణమ్మ, పీఈటీ కవిత, ఉపాధ్యాయులు, ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, వంగర సర్పంచ్ కనగల భారతి, కరణం సుదర్శన్ రావు, కె.పారినాయుడు, డి.రాంబాబు అభినందించారు.


# స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దు



కాశీబుగ్గ, నవంబర్ 13(వార్త): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ కరణకు వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు వురు వక్తలు మాట్లాడుతూ ఐదేళ్ల నుంచి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు, మేధావులు ప్రజాస్వామి కవాదులు అనేక రూపాల్లో నిరసనను వ్యక్తం చేసినా కేంద్రం మౌనంగానే ఉందని అభిప్రాయడ్డారు. వెంటనే స్పందించి మౌనాన్ని వీడి స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్య మాలకు రాష్ట్ర, దేశ ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. పారిశ్రామిక అభి వృద్ధికే కట్టుబడి ఉన్నామని చెబుతున్న ప్రభుత్వం ప్లాంట్ ప్రైవేటీకరణను జరగ కుండా ప్రయత్నాలు మొదలు పెట్టాలని అభిప్రాయ పడ్డారు. వెనుకబడిన ఉత్త రాంధ్రను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు. జనవరిలో జరిగే ఉద్యమంలో ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను జాతీయ సంపదగా గుర్తించి వాటిని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు పత్రి దానేష్, కార్యదర్శి పిండి వెంకట్రావు, ఉపాధ్యక్షుడు రామారావు, సహాయక కార్యదర్శి సోమనాథం, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, దున్న కృష్ణ, పూర్ణచంద్రరావు, జోగారావు, వైకుంఠ రావు, ఢిల్లీరావు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులూ..ఆందోళన చెందకండి

**కాశీబుగ్గ, నవంబర్ 13(వార్త):** టిడ్కో ఇల్లు కొరకు నగదు డిపాజిట్ చేసిన లబ్ధిదారులు ఆందోళన చెండాల్సిన అవసరం లేదని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్‌లో ఇండ్ల నిర్మాణా లు, ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు అర్జీలు అందజేశారు. అర్బన్ లే అవుట్లలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు, ఇసుక వంటి సమస్యలపై 18 మంది లబ్దిదారులు అర్జీలు అందజేశారు. సంబంధిత శాఖల ఆదికారులతో మున్సిపల్ కమిషనర్ చర్చించి పరిష్కరించారు.. ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని, ఇండ్ల కొరకై నగదు డిపాజిట్ చేసిన లబ్దిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ తెలిపారు. అర్బన్ హౌసింగ్ కి సంబంధించి లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కార్యాలయం తీసుకురావాలని కోరారు.




# యథేచ్ఛగా ఇసుక దోపిడీ



**జలుమూరు, నవంబర్ 13(వార్త):** జలుమూరు మండలంలో పట్టపగలే ఇసుకను తోడేస్తున్నారు.. అది కూడా యంత్రాలు పెట్టి. కూలీలను మాత్రమే పెట్టి ట్రాక్టర్లకు మాత్రమే లోడ్ చేయాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. కానీ ఓ నేత కుమారుడు అభయం ఇవ్వడంతో పట్టపగలే యదేచ్ఛగా తవ్వేస్తున్నారు అక్రమార్కులు. ఏకంగా లారీలకు ఎక్కించేస్తున్నారు. విశాఖలో ఒక్కో లారీకి రూ 40 వేల ధర పలుకుతోంది. సగం నీకు.. సగం మాకు అన్నట్లు ఇక్కడ వ్యవహారం సాగుతుందని తెలుస్తోంది. దీనిపై ఆ బడా నేత కుమారుడు ఎలా స్పందిస్తాడో చూడాలి. దీనిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి అక్రమ తవ్వకాలు నిరోధించాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## బోరు పనిచేయక ఇక్కట్లు

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** నరసన్నపేటలోని చెరువు గట్టు వీధి వద్ద ఉన్న బోరు పనిచేయక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. బోరు బాగు చేయాలని పంచాయతీ, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బోరు బాగు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.





## సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా విడుదల

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా విడుదల చేశామని తహశీల్దార్ టీ సత్యనారాయణ తెలిపారు. బుధవారం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ.. స్థానిక మండలంలో ఆరు డి సి లు, 72 టీసీలు ఉన్నాయని తెలియ జేశారు. సుమారు 18 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈనెల 23వ తేదీన ఎన్నికలు జరగవలసి ఉందని అయితే శాసనసభ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు వాయిదా పడ్డాయని స్పష్టం చేశారు.

## అపార్ నమోదు వేగవంతం చేయండి



**జలుమూరు, నవంబర్ 13(వార్త):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఆపార్ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని పేడాడ దాలి నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ప్రైవేట్ స్కూలుకు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. దీనివలన రాబోయే విద్యా భవిష్యత్తు ప్రణాళికలకు దేశంలో ఎక్కడైనా దీనిని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## 'రైతులకు అవగాహన కల్పించండి'




**జలుమూరు, నవంబర్ 13(వార్త):** పంట పొలాలను సారవంతం చేసేందుకు తగిన సలహాలు, సూచనలను రైతులకు అందించాలని జిల్లా రిసోర్స్ పర్సన్ సెంటర్ ఏడీ కృష్ణారావు తెలిపారు. బుధవారం నరసన్నపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట, సారవకోట, జలుమూరు మండలాల వ్యవసాయ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సారవంతంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఏ, ఏవోలు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

**మెళియాపుట్టి, నవంబర్ 13(వార్త):** పిల్లలు ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని ఫిజియోథెరపీని పిల్లలు ఎస్. ఈశ్వరరావు తెలిపారు. బుధవారం నాడు మండలకేంద్రంలో గల జిల్లాపరిషత్ పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో పలువురు పిల్లలకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఫిజియోథెరపీ అవసరమని అనేక అంశాలను తెలియ పరిచారు. అనంతరం సహిత ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్లు మాట్లాడుతూ 0నుంచి 18 సంవత్సరాల వయసు గల పిల్లలను గుర్తించి ఫిజియోథెరపీ సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## నేటినుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**జలుమూరు, నవంబర్ 13(వార్త):** మండల కేంద్రం సారవ కోటలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడతాయని గ్రంథాలయ అధికారిని డి.సాయమ్మ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు పాటుగా అనేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# అపార్..అష్టకష్టాలు

### -తల్లితండ్రులకు పాట్లు
### -డేటా సరిపోలక తిప్పలు




**వంగర, నవంబర్ 13(వార్త):** ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న అపార్ కార్యక్రమం వలన కొందరు విద్యార్థులకు కొన్ని ఇబ్బందులు తప్పడం లేదు,ఆధార్ కార్డు లో వున్న స్టూడెంట్ డేటా కి స్కూల్స్ రికార్డుల్లో వున్నా స్టూడెంట్ డేటా సుమారుగా 35 శాతం వరకు విద్యార్థులకు సరిపోక పోవడం తో అపార్ రిజిస్ట్రేషన్ లో పెండింగ్లో చాలావరకు విద్యార్థులు వున్నారు. విద్యార్థులు యొక్క బర్త్ మరియు పేరు లో మార్పులు కోసం, విద్యార్థులు వారి తల్లీ దండ్రులు పడరాని పాట్లు పడుతున్నారు.చాలావరకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆఫీసులు, అధికారుల చుట్టూ రోజులు తరబడి ప్రదర్శనలు చేసిన సమస్య పరిష్కారం దొరకడం లేదు అని,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు లబో దిబో మంటు మొర పెడుతూ వాపోతున్నారు, కొన్నింటిని మార్పు కోసం ఖర్చులకి చేతి చమురు కూడా వదులుతుంది అని ఆవేదన చెందుతున్నారు.అన్ని డాక్యుమెంట్స్ ఉంటేనే అప్లై చేస్తాం అనంటున్నారని ఆవేదన చెందుతున్నారు. సచివాలయాల్లో ఆధార్ డిజిటల్ అసిస్టెంట్లు,లాయర్ నోటరీ తప్పనిసరిగా ఉండాలని తెలపగా పట్టణాలకు వెళ్లి నోటరీ చేసుకోవడం చాలా ఇబ్బందిగా వుంది అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అంటున్నారు,కొందరు ఐతే కూలి కెళ్తే గాని కుండాడని, కడుపు నిండని వారు చాలా ఆవేదన చెందుతున్నారు, దీంతో అధికారులు చుట్టు ప్రదక్షిణలు చేసిన కొందరు సచివాలయ సిబ్బంది, మరియు తహసీల్దార్ సిబ్బంది అప్లికేషన్ ల లో సంతకాలు కోసం వెళితే ఆక్కడున్నాం, ఇక్కడున్నం అంటూ సాకులు చెప్పి మాకున్న సహనాన్ని కోల్పోయినట్లు చేస్తున్నారు అని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అంటున్నారు.ఆఖరికి ఎలాగో ఒకలాగా మండల స్థాయిలో పని ఐపోఇంది హమ్మా అని అనుకుంటే, మరల డివిజన్ లెవెల్ లో కి వెళ్లి చేసుకుని రావాలని తహసీల్దార్ సిబ్బంది చెప్పగ, తలలు పట్టుకొని మొర్రోమని డివిజన్ కేంద్రం కు వెళ్లి ఈ సర్టిఫికెట్స్ కోసం తిరగవలసి వస్తుంది అని అప్లికేషన్ దారులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కూల్ లెవెల్ కాలేజీ లెవెల్ లో కొన్ని మార్పులు కోసం జీ ఓ ని విడుదల చేయగా,కొంతవరకు అపార్ వర్క్ అప్డేట్ స్పీడ్ అందుకోగా, ఇంకొందరు విద్యార్థులు డేట్ సరిగా లేక విద్యార్థులు వారి తల్లిదండ్రులు నానా అవస్థలుపడుతున్నారు.

**మారని అధికారుల తీరు**

కింద స్థాయి నుండి అంత డిజిటల్ సైన్ కావడం తో మరల ప్రజలు ఆఫీస్ చుట్టూ తిరగడం దేనికి అని ఒక్క సచివాలయంలో అప్లికేషన్ ఇస్తే చాలుగా వారే ఫార్వర్డ్ చేస్తారు అని అంటున్నారు, ఈ ప్రభుత్వంలోనైనా విద్యార్థులు సౌలభ్యం కోసం మంచి నిర్ణయం తీసుకోవాలని వారు అంటున్నారు. మండల కేంద్రం, గ్రామాల్లో ఇంత ప్రభుత్వ వ్యవస్థ ఉండి ఇంకా ఆఫీస్ లు చుట్టూ ప్రజలు తీరగడం ఎమిటీ అని అంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పితే సంబందించిన అధికారులు పైన చర్యలు ఉంటాయిఅని ఇప్పటికే పలుమార్లు చెప్పినప్పటి, ఇంకా కొందరు అధికారులు మారకపోవడం గమనార్హం. దీనిపై మండల మేజిస్ట్రేట్, తాసిల్దార్ డీ ధర్మరాజుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆఫీసుకు వచ్చి మొర పెట్టారు. మరి తదుపరి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మీరు కష్టాలను ఏ విధంగా పరిష్కరిస్తుందో చూడాల్సిందే.

# ధాన్యం కొనుగోలుపై శిక్షణ

**వంగర, నవంబర్ 13(వార్త):** ధాన్యం కొనుగోలు పై గ్రామ స్థాయిలో ఉన్న ఆర్బీకే సెంటర్ల వ్యవసాయ అధికారులు, పిపిసి సిబ్బంది, టెక్నీకల్ సిబ్బందికి బుధవారం తహసీల్దార్ ధర్మరాజు, డిప్యూటీ తహసీల్దార్ పిన్నింటి రామారావు ఆధ్వర్యంలో జిల్లా టెక్నికల్ సిబ్బంది పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చారు. రేగిడి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో చీపురుపల్లి ఆర్డీవో సత్యవాణి హాజరై క్షేత్ర స్థాయిలో అక్కడ సిబ్బందికి కొన్ని ఆదేశాలు జారీ చేశారు. రైతులు వద్ద నుండి ప్రభుత్య నిబంధనలు ప్రకారం ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్కు 2320, కామన్ రకానికి 2300 ప్రభుత్యం చెల్లిస్తుందని ఆమె తెలియజేసారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని, వంగర, రేగిడి మండలాల డిప్యూటీ తహసీల్దార్ రామారావు తెలిపారు.



# బారువలో ప్యాసింజర్ రైళ్లకు హాల్ట్ కల్పించండి

**సోంపేట, నవంబర్ 13(వార్త) :** ఖుర్ధా రైల్వే డివిజన్ పరిధిలో పురాణ ప్రసిద్ధి గాంచిన బారువలో ఆ పేరుతో రైల్వే స్టేషన్ ఉందని ,ఈ స్టేషన్ పై ఆధారపడి సుమారు 70 గ్రామాలకు చెందిన ప్రయాణీకులు ఆధారపడి ఉన్నారని ,ఇక్కడ ప్రత్యేకంగా రైళ్లు ఆపాలని డిమాండ్ చేయడం లేదని ,ఈ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్యాసింజర్ రైళ్లను ఆపాలని అనేక దశాబ్దాలగా విజ్ఞప్తి చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ,ఇప్పటికైనా పట్టించికుని ఈ ప్రాంతీయులకు న్యాయం చేయాలని రైల్వే యూజర్స్ కమిటీ ప్రతినిధులు కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి బుధవారం లేఖలో డిమాండ్ చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన బారువ రైల్వే స్టేషన్ లో నాటి నుంచి నేటి వరకు ఎటువంటి రైళ్లు ఆగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బ్రహ్మపుర ,విశాఖ ఇంటర్సిటీ ,ఎక్స్ప్రెస్ , బ్రహ్మపుర పాసింజర్ , భువనేశ్వర్ విశాఖ ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ , పూరి సంబల్పూర్ ఎక్స్ప్రెస్ ,, వంటి రైళ్లు ఈ స్టేషన్లో ఆపాలని అనేక దశాబ్దాలుగా విన్నవిస్తున్న అధికారులు ఎవరు స్పందించకపోవడంతో ఈ స్టేషన్ పరిధిలో ఉన్న 70 గ్రామాల చెందిన ప్రయాణీకులు బాధలు లేఖలో వివరించారు. ఇప్పటికైనా రైల్వే శాఖ ఉన్నతాధికారులు స్పందించి బారువా స్టేషన్లో మీదుగా వెళుతున్న రైళ్లకు స్టా పేజీలు కల్పించాలని సాధన సమితి ప్రతినిధులు రాంబుడ్డి గణపతి , రత్నాల శ్రీనివాసరావు ,మద్దు కుమార్ , బుధవారం లేక ద్వారా తెలియజేశారు. తక్షణమే తగు చర్యలు తీసుకుని న్యాయం చేయకపోతే రైలురోకో ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.



## కొప్పలవెలమ సంక్షేమ డైరెక్టర్గా శ్రీను



**వంగర, నవంబర్ 13(వార్త):** రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ డైరెక్టర్గా వంగర మండలంలోని కింజంగి గ్రామానికి చెందిన బలిజిరెడ్డి శ్రీనివాస రావును నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు టీడీపీ శ్రేణులు తెలిపాయి. ఈ పదవి తనకు వరించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్కు శ్రీను ధన్యవాదాలు తెలిపారు.

## చీపురుపల్లి ఆర్డీవోతో సీఎస్ డీటీ భేటీ



**వంగర, నవంబర్ 13(వార్త):** చీపురుపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి సత్యవాని ని వంగర, రేగిడి మండలాల డిప్యూటీ తాసిల్దార్ పిన్నింటి రామారావు ఆమెను కలిశారు. అనంతరం ఆర్డిఓ ను కలిసి రేగిడ, వంగర రెండు మండలాలలో పౌరసరఫరాల శాఖ పనితీరు, మరియు రెండు మండలాలలో యున్న సమస్యలు, రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ లు పనితీరు, ఆయా మండలాల్లో యున్న రైస్ మిల్స్, ధాన్యం కొనుగోలుకు సంబంధించి, క్రింద స్థాయిలో సిబ్బంది , ఆర్ బి కె సెంటర్స్, పిఎసిఎస్ సొసైటీ లు తదితర అన్ని పరిస్థితులు గురించి వివరించినట్లు తెలిపారు.

## ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సాయం



**భామిని, నవంబర్ 13(వార్త):** భామిని ప్రభుత్వ జూనియర్ కాలేజ్లో ఇంటర్ చదువుతున్న జి.సిద్ధార్థ్, జి. సోని, జి.సోనాలి, టి.విజయకుమారి విద్యార్థులు సివిక్స్ సబ్జెక్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సివిక్స్ సబ్జెక్ట లెక్చరర్ డాక్టర్ ఎస్.వి.ఎల్.ఎన్ ఉదయ్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ ఆర్థిక సాయం బుధవారం కాలేజ్ ప్రిన్సిపల్ నారాయణరావు విద్యార్థులకు అందజేశారు.

## డ్వాక్రా మహిళలకు శిక్షణ




**భామిని, నవంబర్13(వార్త):** భామిని మండల కేంద్రంలో ఉన్న మహిళా సమాఖ్య కార్యాలయంలో మండలస్థాయి శిక్షణా తరగతులు బుధవారం భామిని ఎంపీడీఓ గుండేలా చంద్రరావు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో అందరికీ జీవిత కాల అభ్యసన, అవగాహన అనే అంశాలపై మహిళా సంఘాలలో ఉన్న గ్రూప్ లీడర్లకు, వి.ఓ. ఏలకు, అంగన్వాడీలకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. వీరితో పాటు భామిని ఏపీఎమ్ చక్రపాణి, ఎమ్ఎఓ, ఐసిడిసి అధికారులు, ఆపరేటర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## జీడీఏలో ఉచిత శిక్షణ..ఉద్యోగావకాశాలు

**శ్రీకాకుళం, నవంబర్13(వార్త):** టాటా స్త్రైవ్ వారి సౌజన్యంతో బొల్లినేని మెడి స్కిల్స్ ఆధ్వర్యంలో జీడీఏ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి , ఉద్యోగాలు కల్పించనున్నట్టు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కోర్స్ చేసేందుకు 18 నుంచి 30 సంవత్సరాలులోపు గల విద్యార్థినీ విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్ పాసైన లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ కోర్సులో చేరవచ్చని సూచించారు. మూడు నెలల శిక్షణ పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. డిగ్రీ పాస్ అయిన వారికి పేషెంట్ రిలేషన్స్ అసోసియేట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్ పాస్ అయిన వారికి డిప్లమో పారా మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. వివరాలకు 7680945357, 9121999654ను సంప్రదించాలన్నారు. ఆసక్తికలవారు రాగోలులోని జెమ్స్ హాస్పిటల్ క్యాంపస్కు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డాక్టర్ లిఖితకు ఎకువూరు సంఘం సన్మానం

**సోంపేట, నవంబర్ 13(వార్త):** సోంపేట మండలం ఎకువూరు మత్స్యకార గ్రామానికి చెందిన వడ్డి లావయ్య కుమార్తె డాక్టర్ లిఖితకు అండమాన్‌లో ఆత్మీయ సన్మానం జరిగింది. మత్స్యకార గ్రామాల నుంచి అండమాన్ నికోబార్ దీవులకు వలస వెల్లి మత్స్యకార సామాజిక (వాడబలిజ) వర్గానికి చెందిన లిఖిత తొలి వైద్యురాలిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అండమాన్ నికోబార్ ఉన్న తెలుగు సమాజం ఆనందం వ్యక్తం చేసింది. ఎకువూరు గ్రామ సంఘం 50వ వార్షికోత్సవ సందర్భంగా లిఖితను అండమాన్ నికోబార్‌లో ఎకువూరు గ్రామ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. లిఖితకు ఎకువూరు గ్రామ సంఘం ప్రతినిధులు బడె తమ్మా రావు, బడె సూరి, వాసుపల్లి , కృష్ణారావు, కొండ శేఖర్, పురుషోత్తమ్, వడ్డీ శ్రీను తదితరులు అభినందించారు

# బాలికల్లో రక్తహీనత నివారణకు చర్యలు

### * స్కానింగ్ సెంటర్ల వద్ద నిఘా పెంచండి * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
### * బేటీ బచావో - బేటీ పడావో అంశంపై జిల్లా స్థాయి కమిటీ

**శ్రీకాకుళం, నవంబర్ 13 (వార్త):** బాలికల్లో హిమోగ్లోబిన్ రేటు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నదని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారందరిని ఆరోగ్యవంతులని చేసే బాధ్యతను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం బేటీ బచావో – బేటీ పడావో అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో భాగంగా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి వారిలో హిమోగ్లోబిన్ శాతం, ఎత్తు, బరువు కొలిచి రక్తహీనత ఉన్నవారిని గుర్తించి ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. బరువు తక్కువగా ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజూ రెండు చొప్పున ఐరన్ పోలిక్ టాబ్లెట్లను విధిగా ఆయా విద్యార్థినిలకు అందించాలని, ప్రమాదకర పరిస్థితుల్లో హిమోగ్లోబిన్ నమోదైన వారు సరైన పౌష్టిక ఆహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డి వార్మింగ్ టాబ్లెట్లను తప్పనిసరిగా వేసుకునేలా చూడాలని, ఇకపై తరచుగా హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది డ్రాప్ అవుట్ విద్యార్థినిల సంఖ్య 2245 గా నమోదు కావడం ఆందోళనకర విషయమన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించినప్పుడే భవిష్యత్తులో మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు ఏర్పాటు తప్పనిసరిగా చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేని పాఠశాలలపై ఆరా తీశారు. ఆర్టీసి కాంప్లెక్సు, రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాల్లో పాలిచ్చే తల్లులకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేశామని, వాటి సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు. స్త్రీ పురుషుల నిష్పత్తిపై కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ప్రశ్నించగా గతంలో కంటే అబి




వృద్ధి ఉందని, పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, స్కానింగ్ సెంటర్లు వద్ద నిఘా ఉంచినట్లు ఆమె వివరించారు. డెలివరీకీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయిస్తారని చెప్పారు. ప్రతీ ఆసుపత్రి నుండి డెలివరీ డేటా ప్రతీ నెలా వస్తుందా? లేదానని, ఆడ పిల్లలు జననాలు తక్కువగా నమోదు అవుతున్న ఆసుపత్రులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతిశ్రీ బేటీ బచావో – బేటి పడావో పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా స్థాయిలో రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని, పిల్లల భాగస్వామ్యంతో జిల్లా స్థాయిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 900 మంది విద్యార్థులతో జిల్లా స్థాయిలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించిన తీరును వివరించారు. జిల్లాలోని పలు ప్రదేశాలలో గ్రీవెన్స్ హాల్, ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లు (శ్రీకాకుళం, పలాస, సోంపేట, నరసన్నపేట) మొదలైన వాటిలో పాలిచ్చే తల్లుల కోసం బేబీ ఫీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, బాలికా శిశు రక్షణ సమస్యలపై జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, శ్రీకాకుళం సమన్వయంతో పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలసభల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కౌమార దశలో ఉన్న బాల బాలికలకు లింగ సమానత్వాన్ని గుర్తించే విధంగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు నివారించడానికి, అలాగే బాలికలకు వారి భవిష్యత్తు తీర్చిదిద్దుకొనే విధంగా శిక్షణలు ఉండాలన్నారు. శాఖల వారీగా బాలికల సంరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి అత్యవసర ఫోన్ నెంబర్ల గోడపత్రికను, కిశోర బాలికా వికాసం అనే మరో గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మీనాక్షి, సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు, డిఎస్‌డిఓ శ్రీధర్, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఉజ్వల్ పాల్గొన్నారు.



## క్రీడల్లో మరింతగా రాణించాలి

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 13 (వార్త):** క్రీడలలో మరింత రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్జీయుకేటి శ్రీకాకుళం డైరెక్టర్ కె.విజిడి బాలాజీ అన్నారు. విజయవాడలో ఈనెల 9 నుంచి 11 వరకూ జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ వాలీబాల్ పోటీలో ఆర్జియుకెటి శ్రీకాకుళం విద్యార్థులు ఎం.మౌనిక, ఎస్.జీవిత ఉత్తమ ప్రతిభను కనబరచి జాతీయస్థాయిలో జరగబోయే ఎస్.జి.ఎఫ్ వాలీబాల్ పోటీలలో సెలెక్ట్ అయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఆర్జీయూకేటీ డైరెక్టర్ కె.విజిడి బాలాజీ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు. జిల్లా అండర్ 19 టీంకు ఆర్జీయూకేటి శ్రీకాకుళం ప్రాంగణంలోనే ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన రాజు, టి.దిలీప్ కుమార్ ట్రైనింగ్ క్యాంపును నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేశారని చెబుతూ వారిని కూడా అభినందించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ మోహన కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఇంగ్లీషు విభాగపతి నూకేష్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసరావు, విశ్వనాథ్ బీసై, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**శ్రీకాకుళం, నవంబర్ 13(వార్త):** శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజుతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారం రోజులు పాటు బాలల దినోత్సవం, చిత్రలేఖనం పోటీలు, పుస్తక ప్రదర్శన, వివిధ పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమ కారుల సంస్మరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పివి భాస్కర రాజా పాల్గొన్నారు.

## యాజమాన్యమే జీతాలివ్వాలి
### ఆర్టీసీ ఈడీని కోరిన ఔట్‌సోర్సింగ్ యూనియన్

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 13(వార్త):** ఆర్టీసీ ఈడీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవి వర్మను ఆర్టీసీ అవుట్సోర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆర్టీసీలో కాంట్రాక్టు వ్యవస్థను సమూలంగా రద్దు చేసి ప్రతి కార్మికుడికి యాజమాన్యం ద్వారానే జీతాలు అందేలా చూడాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఈ పోస్టుల్లో భర్తీ చేయాలని కోరారు. ఆర్టీసిలో సుమారు 8వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు, ఆ కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి, అప్కాస్‌లో చేర్పించేలా చూడాలని కోరారు. ప్రస్తుతం కాంట్రాక్టుల ద్వారా చెల్లిస్తున్న జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆర్టీసీ ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, ఔట్ సోర్సింగు ఉద్యోగుల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తంగుడు ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి కుమార్ నాయక్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.బాజి, రాష్ట్ర ట్రెజరర్ సుధీర్, వైస్ ప్రెసిడెంట్ గజపతి, మధుసూదన్ రావు, గంగాంజనేయులు, అశోక్, వివిధ జిల్లాలనుండి వచ్చిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



# వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరంగా చర్యలు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి సన్యాసినాయుడు




**శ్రీకాకుళం లీగల్, నవంబర్ 13(వార్త):** పిల్లలు ఎవరు కూడా వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదని తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేసే వారిపై ఈ చట్టం ద్వారా శిక్షలు వేసే పరిస్థితి ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వయావృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన వయావృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజంలో సాంప్రదాయ పద్ధతులు, విలువలు, పెద్దవారి పట్ల భద్రత, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 2007లో తీసుకొచ్చినటువంటి ఈ చట్టం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వయో వృద్ధులకు చేరాలని, దీనికి వయో వృద్ధుల శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఉండటం వల్ల ఈ చట్టం ప్రాధాన్యత తెలియకపోవటం వల్ల చాలా మంది వృద్ధులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మూడు డివిజన్ల పరిధిలో ఉన్న రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర శాఖల సహకారాన్ని తీసుకొని పెద్దయెత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. సాధారణ న్యాయస్థానాల కంటే సత్వర న్యాయం అందించే వెసులబాటు ఈ చట్టాన్ని అమలు చేసే రెవెన్యూ డివిజన్ అధికారులు కలెక్టర్లకు ఉన్నాయన్నారు. వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ నర్తు కళ్యాణ్ బాబు. రిమ్స్ ఆస్పత్రి మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ అఖిల, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు జి.ఇందిరా ప్రసాద్, పాలిసెట్టి మల్లిబాబు, రిటైర్డ్ జిల్లా విద్యాశాఖఅధికారి బలివాడ మల్లేశ్వరరావు. సీనియర్ జర్నలిస్ట్ శాసపు జోగినాయుడు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనర్లతో పనిచేయించడం నేరం



**శ్రీకాకుళం టౌన్, నవంబర్13 (వార్త):** 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలతో పని చేయించడం నేరమని లేబర్ ఆఫీసర్ వై.శైలేష్ కుమార్ అన్నారు. బుధవారం శ్రీకాకుళం నగరంలోని వివిధ వ్యాపార సముదాయాలు, మెకానిక్ షాప్‌లు, వెల్డింగ్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ మైనర్లతో పనిచేయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బడిబయట పిల్లలను పనికి కాకుండా బడికి మాత్రమే పంపించాలని సమగ్ర శిక్ష ఏ.ఎల్.ఎస్ కోఆర్డినేటర్ జనార్ధన అన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ కె.శివాజీ, కౌన్సిలర్ ఎం.సునీత, ఎం. స్వర్ణలత, హెచ్‌డబ్ల్యుఓ సోషల్ వెల్ఫేర్, మోహన్, బ్రెడ్స్ ప్రతినిధి మాధవి, రూరల్ పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్కే మదీనా పాల్గొన్నారు. అనంతరం సింగుపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామచంద్రరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరారీలో చిట్స్ మేనేజర్

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 13 (వార్త):** చిట్టిదారుల ఇంటికి వెళ్లి పెట్రోల్ పోసిన కేసులో ఓ ప్రైవేట్ చిట్స్ మేనేజర్ ఆర్.మణికంఠ పరారీలో ఉన్నాడని రెండో పట్టణ సీఐ ఈశ్వరరావు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ప్రకాష్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కరకవలస రమ, సత్యనారాయణపై ఆ సంస్థ మేనేజర్ మణికంఠ ఈనెల9న పెట్రోల్ పోసి హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితులు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. నిందితుడు మణికంఠ ఆచూకీ లేదని, అతని కోసం గాలిస్తున్నామన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546